మంగళవారం
5మే 2026
సంపుటి: 18 సంచిక:109
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..
Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com
స్థాపితం : 2008
RNI No. APTEL/2008/24928Postal Registration No.: VZM/22/2020-2022 Period of Renewal

# ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక
PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

**అరంగేట్రం అద్భుతం...**
**విజయ్‌కు నారా లోకేష్ అభినందనలు**




# కింగ్ మేకర్ కాదు 'కింగే'..



**దళపతి ప్రస్థానం ఇదే..!**
**టీవీకే పార్టీ అధినేతకు అభినందనల వెల్లువ**
**"అభినందనలు మిత్రమా, నువ్వు చరిత్ర సృష్టించావ్" అంటూ విక్రమ్ పోస్టు**
**"బ్లాస్టు బ్లాస్టు" అంటూ విజిల్ వేసిన వీడియోను పంచుకున్న జీవా**

తమిళనాడు: అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లోవిజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కజగం' పార్టీ అధికార ఐవీఖ, ఖ పార్టీలకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. టీవీకే పార్టీ స్థాపించిన రెండేళ్ల 2 నెలల్లోనే విజయ్ చరిత్ర సృష్టించాడు. దీంతో తమిళనాడు అంతటా పార్టీ కార్యకర్తలు, అభిమానుల సంబ రాలు మిన్నంటాయి. టీవీకే, విజయ్ అంటూ నినా దాలు చేస్తుండగా, పనై యూర్‌లోని పార్టీ ప్రధాన కార్యా లయం బయట పార్టీ కార్యకర్తలు గుమిగూడి స్వీట్లు పంచారు. 2024 ఫిబ్రవరి 2న తమిళగ వెట్రి కజగం పార్టీ స్థాపించారు ఇలాం టి ఎన్నికల ఫలితాలు, రాజకీయ విశ్లేషణ కోసం మా ్రాశీశ్రీఠఅఎం విభాగాన్ని చదవండిటీవీకే అధినేత విజయ్ పూర్తి పేరు జోసెఫ్ విజయ్ చంద్రశేఖర్. 1974 జూన్ 22న విజయ్ చెన్నైలో జన్మించారు. విజయ్ తండ్రి సినీ దర్శకుడు చంద్రశేఖర్, తల్లి గాయని శోభ. విజయ్ 1980ల్లో బాలనటుడిగా సినీ ప్రస్థానం ప్రారంభించారు. 1992లో నాలైయ తీర్పు చిత్రంతో విజయ్ హీరోగా మారాడు. 70 కిపైగా తమిళ సినిమాల్లో నటించిన విజయ్ స్టార్ గా ఎదిగారు. 2009లోనే


వివరాలు2లో..

**శ్రీకాళహస్తిలో**
# ఘోర రోడ్డు ప్రమాదం

**ఆగివున్న లారీని ఢీకొన్న అంబులెన్స్- నలుగురు దుర్మరణం**




**రాష్ట్రంలో మరో మూడ్రోజులు**
# భిన్న వాతావరణ పరిస్థితులు



అమరావతి: ఏపీలో మరో మూడు రోజులు భిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగనున్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో ఎండల తీవ్రత, మరికొన్ని ప్రాంతాల్లో వర్షాల ప్రభావం ఉంటుందని తెలిపారు. విదర్భ నుంచి తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు మీదుగా కొమోరియన్ ప్రాంతం వరకు ద్రోణి విస్తరించి ఉందని.. దీని ప్రభావంతో రేపు పార్వతీపురం మన్యం, అల్లూరి, పోలవరం, విశాఖపట్నం జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు

వివరాలు2లో..

# ప్రతి ఇంటికీ ప్రాపర్టీ కార్డు

**'నక్ష' ప్రాజెక్టును తిరిగి గాడిలో పెట్టేందుకు యత్నం**




అమరావతి: పట్టణాలు, నగరాల్లో ప్రజల ఇళ్లు, ఇతర ఆస్తులు, భూములకు ప్రాపర్టీ కార్డులు జారీ చేసే నక్ష ప్రాజెక్టు పనులు తిరిగి ప్రారంభం కానున్నాయి. ఎంపిక చేసిన పుర, నగరపాలక సంస్థల్లో పెండింగ్ పనులను పూర్తి చేయించాలని ప్రభుత్వం యోచిస్తోంది. వైకాపా ప్రభుత్వం ఈ ప్రాజెక్టు పనులను పక్కన పెట్టడంతో గతేడాది ఫిబ్రవరిలో గడువు ముగిసింది. ప్రస్తుతం కేంద్ర

వివరాలు2లో..

## ఈ ఎన్నికలు ఎప్పటికీ
# గుర్తుండిపోతాయి

**ఐదు రాష్ట్రాల ఎన్నికల కౌంటింగ్ వేళ ప్రధాని మోదీ ట్వీట్**
**నైపుణ్యం, కృషి, కరుణ విలువలపై ఆసక్తికర వ్యాఖ్యలు**
**సోషల్ మీడియాలో పోస్ట్‌పై మొదలైన విస్తృత చర్చ**
**రాజకీయ సంకేతమంటూ విశ్లేషకుల భిన్నాభిప్రాయాలు**



పశ్చిమ బెంగాల్‌లో కమలం వికసించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా విజయంపై ఆయన ఈమేరకు స్పందించారు. 2026 ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. మరోవైపు.. అస్సాం ప్రజలు మరోసారి ఎన్డీయేను ఆశీర్వదించారని పేర్కొన్నారు. తమిళనాడులో టీవీకే అద్భుతమైన ఫలితాలు సాధించిందన్నారు. తమిళనాడు పురోగతికి, అక్కడి ప్రజల సంక్షేమానికి కేంద్రం పాటుపడుతూనే ఉంటుందని చెప్పారు."బెంగాల్ ఎన్నికల్లో ప్రజాశక్తిదే పైచేయి అయ్యింది. భాజపా సుపరిపాలన రాజకీయాలు ఘన విజయం సాధించాయి. ప్రజలు

వివరాలు2లో..

# ఏపీ ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్.



**పారిశ్రామిక క్లస్టర్లకు రోడ్డు, రైల్, పోర్టు కనెక్టివిటీ తప్పనిసరి**
**రవాణా వ్యయం తగ్గింపు అత్యంత కీలకమని స్పష్టీకరణ**
**పరిశ్రమలు, మౌలిక వసతులు, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి**
**ప్రతి జిల్లాలో మెగా ఇండస్ట్రియల్ పార్క్.. యువతకు ఉపాధి కల్పన**

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో తయారయ్యే స్థానిక ఉత్పత్తులను ప్రపంచ స్థాయి బ్రాండ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్పత్తుల నాణ్యతను పెంచడంతో పాటు, వాటికి ప్రపంచ మార్కెట్ కల్పించేందుకు అవసరమైన పటిష్ఠమైన ప్రణాళికలతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ఎపి సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో 'ప్రొడక్ట్ పర్ఫెక్షన్ క్లస్టర్ల' ఏర్పాటుపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఈ క్లస్టర్లు చోదకశక్తులుగా మారాలని ఆకాంక్షించారు. పారిశ్రామిక క్లస్టర్లకు సమగ్రమైన లాజిస్టిక్స్ కనెక్టివిటీని అందించడం అత్యంత కీలకమని సిఎం

వివరాలు2లో..

# 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్-ట్రంప్ కొత్త ప్లాన్

**హార్మూజ్ లో ప్రవేశిస్తే అమెరికా బలగాలపై దాడి చేస్తాం**
**ఇరాన్ సైన్యం హెచ్చరిక**



వాష్టింగ్టన్, టెహ్రాన్ : అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ తాజాగా 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్' పేరుతో కొత్త ప్లాన్ ను ప్రకటించారు. యుద్ధ కారణంగా హార్మూజ్ జలసంధిలో చిక్కుకున్న ఓడలను ఈ ప్లాన్ కింద అమెరికా నేవీ సురక్షితంగా బయటకు తీసుకొస్తుందని ట్రంప్ తెలిపారు. ఈ ప్లాన్ సోమవారం ప్రారంభమవుతుందని ట్రంప్ తెలిపారు. 'ప్రపంచంలోని అనేక దేశాలు తమ ఓడలు, సిబ్బందిని సురక్షితంగా బయటకు తీసుకురావాలని మమ్మల్ని అభ్యర్థించాయి. మేము వాటిని సురక్షితంగా గైడ్ చేస్తాం. ఈ ప్రక్రియలో ఎవరైనా అడ్డుపడితే బలప్రయోగం చేసి ఎదుర్కొంటాం- అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో తెలిపారు. ఈ ప్లాన్ ప్రకారం నిష్పాక్షిక దేశాల ఓడలను మాత్రమే సహాయం చేస్తామని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకారం, ఈ ఆపరేషన్‌లో గైడెడ్ మిస్సైల్ డెస్ట్రాయర్లు, వందకి పైగా విమానాలు, డ్రోన్లు, 15,000 మంది సైనికులు పాల్గొంటారు. ఇది పూర్తి ఎస్కార్ట్ మిషన్ కాదని, గైడెన్స్, కోఆర్డినేషన్ ఆధారితమని అధికారులు చెప్పారు. విశ్లేషకులు మాత్రం ఈ ప్లాన్ ను కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనగా విమర్శిస్తున్నారు. ఈ ప్లాన్ తో మధ్య ఆసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింతగా పెరుగుతాయని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, ఇరాన్ లో పాలనను ఉక్కిరిబిక్కిరి చేస్తామని అమెరికా ఆర్థికమంత్రి స్కాట్ బెస్సెంట్ పేర్కొన్నారు. హార్మూజ్ జలసంధింపై అమెరికా చేస్తున్న దిగ్బంధనం విస్తృత ఆర్థిక ఆంక్షలలో ఒక భాగం మాత్రమే అని అన్నారు.భద్రత ఇరాన్ సైన్యం నియంత్రణలోనే...జలసంధిలోకి ప్రవేశిస్తే అమెరికా బలగాలపై దాడి చేస్తామని ఇరాన్ సైన్యం సోమవారం హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ జలసంధిలో నౌకలకు రక్షణ కల్పిస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఇరాన్ ఈ హెచ్చరిక చేసింది. ఈ జలసంధిలో అమెరికా జోక్యం చేసుకుంటే అది

వివరాలు2లో..

# ముగ్గురు సిట్టింగ్ సీఎంల తలరాతలు తారుమారు



పశ్చిమ బెంగాల్ :అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల తలరాతలు మార్చేశాయి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ, తమిళనాడు సీఎం స్టాలిన్, కేరళ ప్రభుత్వాధినేత పినరయి విజయన్‌లు మాజీలుగా మిగిలిపోనున్నారు. మరోవైపు అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి అస్సాం, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిల్లో సిట్టింగ్ స్థానాలను నిలబెట్టుకుంది. అదనంగా పశ్చిమబెంగాల్‌లో ఎన్టీఏ హవా కొనసాగింది. కేరళలో కాంగ్రెస్ భాగస్వామిగా ఉన్న ఎల్‌డీఎఫ్ విజయకేతనం ఎగరవేసింది. తమిళనాట డీఎంకే, అన్నాడీఎంకేల ఆధిపత్యానికి విజయ్ సారథ్యంలోని టీవీకే చెక్ పెట్టింది.పశ్చిమబెంగాల్‌లో మూడున్నర దశాబ్దాల ఏళ్ల సీపీఎం పాలనకు బ్రేక్ వేసి 2011లో అధికార పగ్గాలు చేపట్టిన తృణముల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ.. 2026 వరకు వరుస విజయాలతో ముఖ్యమంత్రిగా కొనసాగారు. ఆమె 15 ఏళ్ల ఆధిపత్యానికి ఎన్డీఏ తెర దించింది. మమతా సైతం కాంగ్రెస్‌లో కేంద్రమంత్రిగా, పలు కీలక పదవులు నిర్వహించి, తర్వాత సొంత కుంపటి పెట్టుకున్న నాయకురాలే కావడం గమనార్హం.ఇక తమిళనాడు సీఎం, డీఎంకే అధినేత స్టాలిన్ కరుణానిధి తండ్రి కరుణానిధి మరణానంతరం పార్టీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి ఎన్నికల్లోనే ముఖ్యమంత్రి

వివరాలు2లో..

# ఏపీ ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్.

మొదటి పేజి తరువాయి

స్పష్టం చేశారు. ఉత్పత్తుల తయారీ కేంద్రాలకు రోడ్డు, రైలు, పోర్టు మార్గాలను అనుసంధానం చేయడం ద్వారా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. రవాణా వ్యయం తగ్గితేనే ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్ లో పోటీతత్వం పెరుగుతుందని, అంతిమంగా పరిశ్రమలకు, రాష్ట్రానికి ప్రయోజనం చేకూరుతుం దని ఆయన వివరించారు. ఈ క్లస్టర్లకు నీరు, విద్యుత్, కోల్డ్ చైన్, వేర్ హౌసింగ్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా లాజిస్టిక్స్ ఇంటిగ్రేషన్ మ్యాపింగ్ జరగాలని సూచించారుసమీక్షలో భాగంగా .... విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లలో అభివృద్ధి చేయనున్న పారిశ్రామిక క్లస్టర్లపై విస్తృతంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వ 'భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన' (భవ్య) పథకం కింద చేపట్టనున్న పారిశ్రామిక, కెమికల్ పార్కుల అభివృద్ధిపై సీఎం అధికారులతో చర్చించారు. 2026-27 నాటికి ఏర్పాటు కానున్న రేర్ ఎర్త్ మినరల్ పార్క్, ఈస్ట్ కోస్ట్ ఇండస్ట్రియల్ కారిడార్, కంటైనర్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్‌తో పాటు 175 ఎంఎస్ఎంఈ పార్కులను క్లస్టర్ల వారీగా అభివృద్ధి చేసే అంశంపై ప్రణాళికలను పరిశీలించారు. పారిశ్రామిక అభివృద్ధి ఫలాలు గ్రామీణ ప్రాంతాలకు, రైతులకు కూడా అందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. పారిశ్రామిక క్లస్టర్లలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను భాగస్వామ్యం చేయడం ద్వారా రైతులు పండించిన పంటలకు మంచి ధర లభించేలా చూడాలన్నారు. 'పరిశ్రమలు-మౌలిక సదుపాయాలు-పర్యాటకం' అనే త్రిముఖ వ్యూహంతో ముందుకు సాగాలని నిర్దేశించారు. ప్రతి జిల్లాలో ఒక మెగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసి స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో పాటు వాటికి అనుబంధంగా ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేయాలని చంద్రబాబు సూచించారు. 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్' కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించి, ఏపీని అగ్రస్థానంలో నిలపాలని దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా యువతలో నైపుణ్యాభివృద్ధి జరగాలని, ఇందుకోసం యూనివర్సిటీల్లో హైబ్రీడ్ విధానంలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టే ఆలోచన చేయాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, పరిశ్రమలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, అటవీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఈ ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి

అద్భుతమైన తీర్పు ఇచ్చారు. వారికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. వారి కలలను, ఆశయాలను నెరవేర్చడానికి సాధ్యమైనంత మేర కృషి చేస్తాం. సమాజంలోని అన్ని వర్గాలకూ అవకాశాలు, గౌరవాన్ని కల్పించే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. అస్సాంలో సాధించిన గెలుపు.. అభివృద్ధికి, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి మేం చేస్తున్న ప్రయత్నాలకు లభిస్తున్న మద్దతును చాటిచెబుతోంది" అని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. భారత్ అంతా 'మోదీమయం'.. భాజపా ప్రత్యేక మ్యాప్‌కార్యకర్తల కృషి లేకపోతే బెంగాల్‌లో ఈ చరిత్రాత్మక విజయం సాధ్యమయ్యేది కాదని ప్రధాని మోదీ అన్నారు. ఏళ్ల తరబడి వారు క్షేత్రస్థాయిలో శ్రమించారని, ఎన్నో ప్రతికూలతలను అధిగమించారని.. వారే తమ పార్టీకి అసలైన బలమని చెప్పారు. కేరళలో విజయంపై యూడీఎఫ్‌కు అభినందనలు తెలిపారు. వికసిత్ కేరళ కోసం కేంద్రం తరఫున సహకారం కొనసాగిస్తామన్నారు. పుదుచ్చేరిలో ఎన్.రంగసామి సర్కారు పనితీరు ఆధారంగా ఓటర్లు ఎన్డీయేకు మరోసారి అధికారాన్ని కట్టబెట్టారని పేర్కొంటూ.. కృతజ్ఞతలు తెలిపారు. మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. భారత్ అంతా 'మోదీమయం'.. భాజపా ప్రత్యేక మ్యాప్‌కార్యకర్తల కృషి లేకపోతే బెంగాల్‌లో ఈ చరిత్రాత్మక విజయం సాధ్యమయ్యేది కాదని ప్రధాని మోదీ అన్నారు. ఏళ్ల తరబడి వారు క్షేత్రస్థాయిలో శ్రమించారని, ఎన్నో ప్రతికూలతలను అధిగమించారని.. వారే తమ పార్టీకి అసలైన బలమని చెప్పారు. కేరళలో విజయంపై యూడీఎఫ్‌కు అభినందనలు తెలిపారు. వికసిత్ కేరళ కోసం కేంద్రం తరఫున సహకారం కొనసాగిస్తామన్నారు. పుదుచ్చేరిలో ఎన్.రంగసామి సర్కారు పనితీరు ఆధారంగా ఓటర్లు ఎన్డీయేకు మరోసారి అధికారాన్ని కట్టబెట్టారని పేర్కొంటూ.. కృతజ్ఞతలు తెలిపారు.

# ముగ్గురు సిట్టింగ్ సీఎంల తలరాతలు తారుమారు

మొదటి పేజి తరువాయి

భాగస్వామిగా ఉన్న ఇండియా కూటమిదే విజయమని అత్యధిక ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. అయితే యాక్సిస్ మై ఇండియా ఎగ్జిట్ పోల్ అంచనాలు నిజమై, విజయ్ సారథ్యంలోని టీవీకే తమిళనాట డీఎంకే, అన్నాడీఎంకేల అధిపత్యాన్ని తుడిచిపెట్టింది. దాంతో పదేళ్ల తర్వాత డీఎంకేను తిరిగి అధికారంలోకి తెచ్చిన సీఎం స్టాలిన్ మాజీగా మిగిలిపోనున్నారు. చరిత్రలో వరుసగా రెండు సార్లు సీఎం బాధ్యతలు నిర్వర్తించిన పినరయి విజయన్‌కు తాజా ఎన్నికల ఫలితాలతో షాక్ తప్పలేదు. ప్రతి ఎన్నికల్లో విలక్షణ తీర్పునిస్తూ ప్రభుత్వాన్ని మార్చేసే కేరళ ఓటర్లు సీపీఐ(ఎం)కు చెందిన విజయన్‌పై నమ్మకంతో వరుసగా రెండో సారి పట్టం కట్టారు. 2016 ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ కూటమి నుంచి గెలిచి మొదటి సారి సీఎం అయి, పూర్తి పదవీ కాలం పూర్తి చేసుకుని, తిరిగి 2021 ఎన్నికల్లో ఎన్నికైన కేరళ మొదటి ముఖ్యమంత్రి ఆయనే. అయితే ఈ సారి కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి ఎల్‌డీఎఫ్‌ను చిత్తుగా ఓడించింది. ఆ క్రమంలో పినరన్ మాజీ సీఎంల జాబితాలో చేరనున్నారు. అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో అస్సాం, పుదుచ్చేరిల్లో వరుసగా రెండో సారి సీఎం బాధ్యతలు చేపట్టబోతున్న ఎన్డీఏ సీఎంలు హిమంత బిశ్వ శర్మ, ఎన్.రంగస్వామిలు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత వరుసగా రెండోసారి గెలుపొందడం విశేషం.

# శ్రీకాళహస్తిలో ఘోర రోడ్డు ప్రమాదం

శ్రీకాళహస్తి (తిరుపతి జిల్లా) : తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని నాయుడు పేట-పూతలపట్టు జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆగి ఉన్న లారీని వెనుక నుంచి అంబులెన్స్ వేగంగా ఢీకొట్టిన సంఘటనలో నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. శ్రీకాళహస్తి రూరల్ ఎస్ఐ వెంకటేష్ కథనం ప్రకారం... పశ్చిమ బెంగాల్ హుగ్లీ జిల్లా అస్తమా రోగి బ్రీజా డోలాయ్ కు అత్యవసర చికిత్స కోసం బెంగుళూరు తీసుకెళ్లేందుకు బంధువులు ప్రయివేట్ అంబులెన్సులో ఆదివారం బయలుదేరారు. సోమవారం తెల్లవారుజామున శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని బృందావన్ హోటల్ వద్ద జాతీయ రహదారి పక్కన ఆగి ఉన్న లారీని అంబులెన్స్ డ్రైవర్ గమనించకపోవడంతో అతివేగంతో వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో అంబులెన్స్ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో అస్తమా రోగి బ్రీజా డోలాయ్ (48)తో పాటు ఆయన భార్య ఠాగూరీ డోలాయ్(40), రోగి అన్న జతిన్ డోలాయ్ (63), సమీప బంధువు గీతా చక్రవర్తి (48), అంబులెన్సు ప్రత్యామ్నాయ డ్రైవర్ జితేష్ పండిట్ (32) సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. అంబులెన్సు డ్రైవర్ రాకేష్ పండిట్(35), మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ పోలీసులు క్షతగ్రాతులను చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజిఎం ఆస్ప్రతికి తరలించారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# చిప్పాడ దివిస్ సహకారంతో నూతన బీటీ రోడ్డు ప్రారంభం

భీమునిపట్నం, ప్రజాస్వామ్యం భీమిలి మండలంలోని చిప్పాడ దివిస్ లేబరేటరీ లిమిటెడ్ యాజమాన్యం సుమారు రూ.47.2 లక్షల విలువైన బిటి రోడ్డు పనులు పూర్తి చేశారు. చిప్పాడ పంచాయతీలో జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి నూతనంగా అభివృద్ధి చేసిన ప్లే గ్రౌండ్ వరకు కొత్తగా నిర్మించిన బీటీ రోడ్డును భీమిలి మండలం టిడిపి అధ్యక్షులు సరగడ అప్పారావు మరియు గ్రామ పెద్దలు యువత కలిసి ప్రారంభించారు. ఈ రోడ్డు వలన చిప్పాడ ఎన్టీఆర్ కాలనీ జగనన్న కాలనీ ఆశ పాలెం తదితర గ్రామాల ప్రజలకు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని సి ఎస్ ఆర్ మేనేజర్ డి. సురేష్ కుమార్ తెలిపారు. చిప్పాడ పంచాయతీకి ఎంతగానో ఉపయోగపడే ఈ రోడ్డు పనులు పూర్తి చేసినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గతంలో చిప్పాడ పంచాయతీ వారు మట్టి రోడ్డు నిర్మాణం చేసుకోగా గ్రామ ప్రజల



విన్నపం మేరకు దివిస్ కంపెనీ బీటీ రోడ్డు పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు.

# 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్-ట్రంప్ కొత్త ప్లాన్

మొదటి పేజి తరువాయి

కాల్పుల విరమణ ఉల్లంఘనగా భావిస్తామని ఇరాన్ స్పష్టం చేసింది. ' ఏ విదేశీ సాయుధ దళం -- ముఖ్యంగా దూకుడు స్వభావం గల అమెరికా సైన్యం -- హర్మూజ్ జలసంధిని సమీపించడానికి లేదా ప్రవేశించడానికి ప్రయత్నిస్తే, వాటిని లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తాం- అని ఇరాన్ సైన్యం సెంట్రల్ కమాండ్ మేజర్ జనరల్ అలీ అబ్దుల్లాహి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# పిజిఆర్ఎస్ రెవెన్యూ క్లినిక్లకు వినతుల వెల్లువ....

**పిజిఆర్ఎస్ రెవెన్యు క్లినిక్ కు మొత్తం 159 వినతులు నమెదు...**
**రెవెన్యుకు సంబంధించిన 68 వినతులు...**
**పెండింగు వినతులను పరిష్కరించి వెంటనే డిస్పోజ్ చేయాలి**



విజయనగరం : సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పీజీర్స్ ) మరియు 'రెవెన్యూ క్లినిక్' కార్యక్రమాలకు జిల్లా నలుమూలల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలపై వినతి పత్రాలు, ఫిర్యాదులను అధికారులకు అందజేసారు. పిజిఆర్ఎస్/రెవెన్యూ క్లినిక్ వినతులపై ఫోకస్ : పిజిఆర్ఎస్/రెవెన్యూ క్లినిక్కు అందిన మొత్తం 159 వినతులు నమెదుకాగా అందులో అత్యధికంగా 68 రెవెన్యూ శాఖవే ఉన్నాయి. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ వినతుల పరిష్కారంలో వేగంవంతంగా పనిచేయాలని, పెండింగు వినతులను పరిష్కరించిన వెంటనే డిస్పోజ్ చేయాలని జిల్లా జాయింటు కలక్టరు సేతు మాధవన్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ వినతుల పరిష్కారంలో ఆలసత్యం వహిస్తే సహించేది లేదని, వినతులపై సత్వర చర్యలు చేపట్టాలని, రెవెన్యూ సమస్యలు, భూ, సర్వే సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింటు కలక్టరు ఆదేశించారు. ఎప్పటికప్పుడు పిజిఆర్ఎస్ వినతులను అన్ లైను ద్వారా వెబ్ సైట్ లో చెక్ చేసుకొని, అధికారులు వినతులు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా వచ్చిన వినతులు, రెవెన్యూ, 68, డిఆర్డిఎ-18, పంచాయతీ రాజ్: 19, మున్సిపల్-7, డి.సి.హెచ్.ఎస్.-2, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ-3, గ్రామ సచివాలయ శాఖ-2, విద్య శాఖ-5, ఇతర శాఖలు-35 వినతులు వచ్చాయి. పి.జి.ఆర్.ఎస్. పై డిజిటల్ పర్యవేక్షణ: 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అందిన కాల్స్ పట్ల బాధ్యతగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంపై అత్యంత శ్రద్ధ వహించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీదారును కలిసి, మాట్లాడిన తర్వాతనే ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆదేశించారు. అర్జీదారునితో మాట్లాడిన తేదీ, సమయం కూడా వారి రిపోర్ట్ లో నమోదు చేయాలన్నారు. పిజిఆర్ఎస్ టోల్ ఫ్రీ నెంబర్ 1100 పై ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ నెంబర్ కు అందిన కాల్స్ కు కూడా సంబంధిత అధికారి సమాధానం సరైన రీతిలో అందజేయవలసి ఉంటుందన్నారు. అర్జిదారుల సమస్యల పరిష్కారంపై సంబంధింత అధికారులను తగు చర్యలు, సత్వర పరిష్కారానిని తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మరియు రెవెన్యు క్లినిక్ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఇ.మురళి, కళావతి, ఎస్. వెంకటేశ్వరరావు, విజయనగరం, చీపురుపల్లి, బొబ్బిలి ఆర్.డి.ఓ లు, సిపిఒ బాలాజి, జిల్లా సర్వే శాఖ ఎ.డి. ఆర్.విజయకుమార్, డిఆర్డిఎ పిడి శ్రీనివాస్ పాణి, హౌసింగు పిడి మురళీధర్, డి.ఇ.ఒ. మణిక్యంనాయుడు, జిల్లా మైక్రో ఇరిగెషను పిడి లక్ష్మీనారాయణ, జెడ్పీ సిఇఒ నాగలక్ష్మి, డి.పి.ఓ., మార్క్ ఫెడ్ మేనేజరు డి.వెంకటేశ్వరరావు, బి.సి.సంక్షేమ అధికారి జ్యోతిశ్రీ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎం.అన్నపూర్ణమ్మ, సెట్విజ్ సి.ఇ.ఒ. పి.విశ్వేశ్వరరావు, వ్యవసాయ శాఖ జె.డి.రామారావు, డి.ఎం.హెచ్.ఒ. డా.జీవనరాణి, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎస్. వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధికల్పనా అధికారిణి ఆర్. మెస్సీ ఇవాంజలీన్, ఐ.సి.డి.ఎస్. పి.డి. కె.వి.బాలమణి, జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు జి.చంద్రిక, వివిధ శాఖల అధికారులు, కలక్టరేటు పరిపాలనాధికారి దేవి ప్రసాద్, మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ పనుల పర్యవేక్షణకు అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకోండి




విశాఖపట్నం : ఇంజనీరింగ్ విభాగానికి చెందిన పనుల్లో పర్యవేక్షణకు అత్యాధునిక సాంకేతికత ను అందిపుచ్చుకోవాలని, తద్వారా సమయం కలిసివస్తుందని, అలానే నాణ్యత మెరుగుపడుతుందని విఎంఆర్డిఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ సూచించారు. సోమవారం సమావేశ మందిరంలో విఎంఆర్డిఎ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్ తో కలిసి ఇంజనీరింగ్ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విఎంఆర్డిఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ సిబ్బంది మరింత మెరుగైన ప్రతిభని కనపరచాలని సూచించారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేయాలని ఆదేశించారు. జూన్ 5 న ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని అనకాపల్లి కొత్తూరు దగ్గర విఎంఆర్డిఎ నిర్మిస్తున్న పార్క్ ను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పార్క్ లో పచ్చదనం, క్రీడా పరికరాలు ఏర్పాటు, వాకింగ్ ట్రాక్ నిర్మాణం వంటివి త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్ మాట్లాడుతూ ఇటీవల విఎంఆర్డిఎ అందుబాటులోకి తీసుకువచ్చిన విస్టా టికెటింగ్ యాప్ వల్ల ఆదాయం మెరుగుపడిందని, దీనిపై విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. సమావేశంలో సెంట్రల్ పార్క్ ఆవరణలో నిర్మించ తలపెట్టిన యాంటి డ్రగ్ పార్క్ నిర్మాణం పై చర్చించారు. ఈ సమావేశంలో పర్యవేక్షక ఇంజినీర్ మధుసూదనరావు, డిఎఫ్ఓ శిరీష, కార్యనిర్వహక ఇంజనీర్లు దుర్గాప్రసాద్, రామరాజు, సుదీర్, జెసిపి సింగ్, ఉప కార్యనిర్వహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ ప్రాపర్టీ కార్డు

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వంతో సంప్రదించి, ప్రాజెక్టును తిరిగి గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం యత్నిస్తోంది. గ్రామాల్లో స్వామిత్వ తరహాలో పట్టణాల్లోనూ ప్రజల ఆస్తులను డ్రోన్లు, జీఐఎస్ టెక్నాలజీ ఆధారంగా సర్వే చేసి, ప్రాపర్టీ కార్డులు జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం 2024లో జాతీయ భౌగోళిక ప్రాదేశిక విజ్ఞాన ఆధారిత భూ సర్వే (నక్ష) ప్రాజెక్టుని ప్రారంభించింది. దేశ వ్యాప్తంగా 152 నగరాలు, పట్టణాల్లో తొలిదశలో అమలు చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో ఒంగోలు, అనంతపురం, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కాకినాడ, తిరుపతి, ఏలూరు, మంగళగిరి-తాడేపల్లి, కుప్పం పుర, నగరపాలక సంస్థలను అప్పట్లో ఎంపిక చేశారు. ఇలా ప్రారంభించి.. అలా వదిలేశారుఎంపిక చేసిన నగరాలు, పట్టణాల్లో గత ప్రభుత్వంలో డ్రోన్ సర్వే పూర్తి చేశాక కీలకమైన క్షేత్రస్థాయి పరిశీలన, రికార్డుల క్రోడీకరణ, మ్యాపింగ్ వంటివి చేయలేదు. దేశంలో పలు రాష్ట్రాలు పట్టణ ప్రజలకు ప్రాపర్టీ కార్డులు జారీ చేసేందుకు సిద్ధమవుతున్నాయి. రాష్ట్రంలో 2027 మార్చిలోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంకార్డులతో లాభం ఇలా.. ప్రజలకు అందించే ప్రాపర్టీ కార్డుల్లో క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆస్తుల వివరాలు తెలుస్తాయి. యాజమాన్యం, ఇళ్లు, భవనాలు, భూములు, స్థలాలు, విస్తీర్ణం వివరాలు కార్డులో నిక్షిప్తమై ఉంటాయి. ఆస్తుల క్రయవిక్రయాలపై రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ సులువవుతుంది. ఈ కార్డుల ఆధారంగా బ్యాంకులు రుణాలివ్వనున్నాయి. సర్వే ద్వారా పట్టణ సమగ్రాభివృద్ధికి అధికారులు ప్రణాళికలు రూపొందించొచ్చు.

**రాష్ట్రంలో మరో మూడ్రోజులు**

# భిన్న వాతావరణ పరిస్థితులు

మొదటి పేజి తరువాయి

వర్షాలు కురవనున్నాయని తెలిపారు. అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు.. శ్రీకాకుళం, విజయనగరం, పశ్చిమగోదావరి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. మరోవైపు మరికొన్ని జిల్లాల్లో ఎండల తీవ్రత, వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఇవాళ 16 జిల్లాల పరిధిలోని 74 మండలాల్లో 41 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. కృష్ణా జిల్లా పెద్దపారుపూడిలో అత్యధికంగా 43.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# కింగ్ మేకర్ కాదు 'కింగే'..

మొదటి పేజి తరువాయి

విజయ్ మక్కల్ ఇయక్కం పేరిట ఫ్యాన్స్ క్లబ్ లు ఏర్పాటు చేశారు. ఫ్యాన్ క్లబ్ లతో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. విజయ్ టీవీకే పార్టీ పొత్తు లేకుండానే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగిందియువ, పట్టణ ఓటర్లను ఆకట్టుకుని టీవీకే రాజకీయశక్తిగా ఎదిగింది. ఎంజీఆర్, ఎన్టీఆర్, తర్వాత పార్టీ స్థాపించి విజయ్ విజయం సాధించారు. ఇప్పటి వరకు వచ్చిన తమిళనాడు ఎన్నికల ఫలితాల్లో 99 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతున్న ుఎఖ 10 స్థానాల్లో విజయం సాధించింది. ఐవీఖం 65 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, 4 స్థానాలు గెలిచింది. ాణవీఖం 54 స్థానాల్లో ఆధిక్యం, 2 స్థానాల్లో విజయం సాధించింది. ఇతరులు ఇప్పటివరకు ఖాతా తెరవలేదు. తమిళనాడు రాజకీయాల్లో ుఎఖ అధినేత విజయ్ చరిత్ర సృష్టించారు.

## అరంగేట్రం అద్భుతం.. . విజయ్‌కు నారా లోకేష్ అభినందనలు

తమిళనాడు :అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దక్షిణాది రాజకీయాల్లో పెను సంచలనాన్ని సృష్టించాయి. సినీ రంగం నుండి రాజకీయ అరంగేట్రం చేసిన 'దళపతి' విజయ్ తన 'తమిళగ వెట్రి కళగం' (ుఎఖ) పార్టీతో ఎన్నికల బరిలో నిలిచి అద్భుతమైన విజయాన్ని నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, విజయ్‌ను ఉద్దేశించి సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. తమిళనాడులో విజయ్ సాధించిన ఘనత కేవలం ఒక విజయం మాత్రమే కాదని, అది ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబమని లోకేష్ తన సందేశంలో పేర్కొన్నారు. కొత్త మార్పును కోరుకుంటున్న తమిళ ప్రజల నమ్మకాన్ని విజయ్ నిలబెట్టుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సేవలో విజయ్ మరిన్ని మైలురాళ్లను అధిగమించాలని లోకేష్ ఆకాంక్షించారఈ ఎన్నికల ఫలితాలు తమిళ రాజకీయ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చివేశాయి. దశాబ్దాలుగా కొనసాగుతున్న ద్రవిడ పార్టీల ఆధిపత్యానికి ధీటుగా విజయ్ తనదైన ముద్ర వేశారు. విజయ్ పార్టీ సాధించిన స్థానాలు మరియు ఓటింగ్ శాతం రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరిచాయి. యువత మరియు అట్టడుగు వర్గాల మద్దతు విజయ్‌కు ఈ స్థాయిలో విజయం చేకూరేలా చేశాయని తెలుస్తోంనారా లోకేష్ తన సందేశంలో రాజకీయాల్లో యువత పాత్ర ఎంత కీలకమో గుర్తుచేశారు. ఒక నాయకుడిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్‌కు తన శుభాకాంక్షలు తెలుపుతూనే, పొరుగు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు మరియు అభివృద్ధి విషయంలో కలిసి పనిచేసే అవకాశం ఉంటుందని పరోక్షంగా సూచించారప్రస్తుతం తమిళనాట విజయ్ అభిమానులు మరియు పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. మరోవైపు, ఏపీకి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు కూడా వరుసగా విజయ్‌ను అభినందిస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ విజయ్ తన రాజకీయ ప్రయాణాన్ని ఎలా ముందుకు తీసుకువెళతారో అన్నది ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారిందిఈ ఫలితాల ప్రభావం రాబోయే రోజుల్లో జాతీయ రాజకీయాలపై కూడా పడే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

# సంక్షేమంతోపాటు అభివృద్ధికీ ప్రాధాన్యత

**-జలధారతో మళ్లీ గ్రామాల్లో జలకళ- రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖామంత్రి - కొండపల్లి శ్రీనివాస్-బొండపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**

ప్రజాస్వామ్యం /బొండపల్లి, ( విజయనగరం) : తమ ప్రభుత్వం సంక్షేమంతోపాటు అభివృద్ధికి కూడా అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారతా సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. బొండపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన సోమవారం శ్రీకారం చుట్టారు. ఆయన ముందుగా నెలివాడ గ్రామంలో సుమారు రూ. 66.15 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, కాలువలను ప్రారంభించారు. అనంతరం కెరటాం గ్రామంలో రూ. 96లక్షలతో నిర్మించిన రోడ్లు, కాలువలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ, తమ పనితీరుకు ప్రస్తుతం జరుగుతున్న అభివృద్దే కొలమానమని స్పష్టం చేశారు. కేవలం సంక్షేమానికే పరిమితం



కాకుండా, అన్ని రంగాలను అభివృద్ధి పథాన నడిపిస్తున్నామని తెలిపారు. పల్లె పండుగలో భాగంగా పలు గ్రామాలకు రహదారులను, డ్రైన్లను నిర్మించడం జరుగుతోందని, అలాగే జలజీవన్ మిషన్ ద్వారా త్రాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి ప్రజలకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కూడా లేకుండా పోయాయని అన్నారు. ఒక్క గజపతినగరం నియోజకవర్గంలోనే సుమారు రూ. 200 కోట్లు విలువైన పనులను నిర్వహించామన్నారు. కేవలం త్రాగునీటి సమస్యల పరిష్కారానికే దాదాపు రూ. 90కోట్లు వరకు వెచ్చించినట్లు వెల్లడించారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు తమ పార్టీపట్ల ఆకర్షితులవుతులై స్వచ్ఛందంగా చేరుతున్నారని చెప్పారు. సుమారు రూ. 10కోట్లు వెచ్చించి గజపతినగరంలో కొత్తగా ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఆసుపత్రులను అభివృద్ధి చేసి, ప్రజలు మెరుగైన వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు త్రాగు, సాగునీటికి ఇబ్బంది లేకుండా జలధార కార్యక్రమం క్రింద పెద్ద ఎత్తున చెరువులను, కాలువలను బాగుచేసుకోవడం జరుగుతోందని తెలిపారు. దాదాపు పదేళ్ల క్రితం చేపట్టిన నీరు-చెట్టు కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది చెరువులను బాగుచేయడం



జరిగిందని, మళ్లీ తమ ప్రభుత్వ హయాంలోనే రైతు సంక్షేమం కోసం ఈ బృహత్ కార్యక్రమాన్ని మొదలు పెట్టామని అన్నారు. ఒక్క మన జిల్లాలోనే సుమారు 8వేలకు పైగా చెరువులను అభివృద్ధి చేస్తున్నామని, వీటిద్వారా దాదాపు 3.50 లక్షల ఎకరాలకు స్థిరంగా సాగునీరు అందుతుందని తెలిపారు. పంచాయితీరాజ్, ఆర్ అండ్ బి రోడ్లకుకూడా మరమ్మతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యాశాఖామంత్రి లోకేష్ చేపట్టిన సంస్కరణల కారణంగా పదోతరగతిలో అద్భుత విజయాలను సొంతం చేసుకున్నామని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలు సైతం గణనీయమైన విజయాలను సాధించాయని పేర్కొన్నారు. ప్రజలందరి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, మంచి పాలన అందించడమే తమ ధ్యేయమని మంత్రి కొండపల్లి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

### అంతర్ రాష్ట్ర
## చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీ

**రూరల్ సీఐ రామకృష్ణ తో పాటు ఎస్ఐ లాలం అర్జున్, పోలీస్ సిబ్బంది**



ప్రజాస్వామ్యం/పాచిపెంటమే 4: ఈరోజు పాచిపెంట పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నఅంతరాష్ట్ర చెక్ పోస్ట్ పీ కోనవలస వద్ద సోమవారం సాలూరు రూరల్ సీఐ పీ రామకృష్ణ గారు, మరియు పాచిపెంట ఎస్ఐ ఎల్ అర్జున్ గారు సిబ్బందితో విశృతంగా వాహన తనిఖీలు నిర్వహించరు. వాహన తనిఖీల్లో నిబంధనలు పాటించకుండా పరిమితికి మించి ప్రయాణికులతో ప్రయాణిస్తున్న వాహనాలకు, నిబంధనలు పాటించని వాహనాలకు ఈ చలానాలో అపరాధ రుసుము విధించాం, ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే రోడ్డు భద్రత నియమాలను పాటించిలని, సురక్షితంగా ప్రయాణించాలని, వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగింది అని ఎస్సై ఎల్ అర్జున్ తెలిపారు.

**డా.సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి**
**మిత్ర-2 స్టాక్ ను పరిశీలించిన రాష్ట్ర జి.సి.డి.ఓ పి.విజయలక్ష్మి.**




భీమునిపట్నం ప్రజాస్వామ్యం మండలంలోని స్థానిక బ్యాంక్ కాలనీ దగ్గరలో ఉన్న ప్రకృతి పాఠశాలలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర - 2 స్టాక్ ను రాష్ట్ర జి.సి.డి.ఓ పి.విజయలక్ష్మి సందర్శించారు స్టాక్ రిజిస్టర్ ఆధారంగా అన్నిటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జి.సి.డి.ఓ శ్రీదేవి మండల విద్యాశాఖాధికారిణి1 ఎం.శివరాణి, మండల విద్యాశాఖాధికారి2 డొకర శ్రీనివాసరావు, ప్రకృతి పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### అవంతి కళాశాల
## అధ్యాపకులు పుస్తక ప్రచురణలు



తగరపువలస, ప్రజాస్వామ్యం అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (ఆటోనమస్) కళాశాలలోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రముఖ అధ్యాపకులు రచించిన మూడు పుస్తకాలను అవంతి విద్యా సంస్థలు చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. డా. ఎస్. హెచ్. షరీఫ్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి, " అడ్వాన్స్డ్ థెర్మోడైనమిక్స్ అండ్ ఎనర్జీ సిస్టమ్స్ " అనే పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకం ఆధునిక థర్మోడైనమిక్స్ సిద్ధాంతాలు మరియు ఎనర్జీ సిస్టమ్స్ పై సమగ్ర అవగాహన అందిస్తుంది. డా. ఏ. ఎమ్. వెంకట్ ప్రవీణ్, కంట్రోలర్ ఆఫ్ ఎక్జామినేషన్స్ "స్మార్ట్ అండ్ సస్టైనబుల్ మెకానికల్ ఇంజనీరింగ్ " అనే పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకం మెకానికల్ ఇంజినీరింగ్‌లో వినూత్న మరియు స్థిరమైన విధానాలను వివరిస్తుంది. వి. ప్రదీప్ కుమార్ "అడ్వాన్స్డ్ మాన్న?ఫాక్చరింగ్ ప్రాసెస్సెస్ అండ్ ఆటోమేషన్ " అనే పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకం ఆధునిక తయారీ విధానాలుఆటోమేషన్ టెక్నాలజీలను వివరంగా చర్చిస్తుంది. అధ్యాపకులు ఇటువంటి పుస్తకాల ప్రచురణలు వలన అకాడమిక్ ప్రతిభ, పరిశోధన దృక్పథం మరియు జ్ఞాన వ్యాప్తికి చేసిన కృషిని ప్రతిబింబిస్తున్నాయిని అవంతి శ్రీనివాసరావు తెలిపారు. అవంతి కళాశాలల యాజమాన్యం పరిశోధనలకు నిరంతరం ప్రోత్సాహం మద్దతు అందిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. మురళీ ణ డైరెక్టర్స్ డా. ఏ. చంద్ర శేఖర్, ఎస్. విశ్వ ప్రసాద్ తెలిపారు.

## 9 నుండి సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు




భీమునిపట్నం, ప్రజాస్వామ్యం ఈ నెల 9 నుండి 11 వరకు స్థానిక మినీ స్టేడియంలో 11 వ ఇంటర్ జోన్ సీనియర్ నేషనల్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సాఫ్ట్ బాల్ రాష్ట్ర కార్యదర్శి కె. శోబన్ బాబు తెలిపారు. ఈ పోటీలకు సంబంధించి సన్ స్కూల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందుగా ఈనెల 4 నుండి 8 వరకు సౌత్ జోన్ నుండి 7 రాష్ట్రాలకు చెందిన స్త్రీలు, పురుషులకు కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని, 9 నుండి జరిగే ఛాంపియన్ షిప్ పోటీలకు వీరు ఈస్ట్ జోన్, వెస్ట్ జోన్, నార్త్ జోన్ జట్ల తో ఇదే మైదానం లో తలపడతారని అన్నారు. ఈ పోటీలకు సుమారు 250 మంది పాల్గొంటారని తెలిపారు. రానున్న 2028 ఒలింపిక్స్ పోటీలలో ఈ సాఫ్ట్ బాల్ కూడా చేర్చడం జరిగిందని, ఇక్కడి నుండి మంచి క్రీడాకారులను ఎంపికచేసి 2027కి ఒలింపిక్స్ టీం తయారు చేయడం జరుగుతుందని అన్నారు.

## ఎస్జీటీల సమస్యలపై కమిషనర్ కు వినతి పత్రం

**ఎస్.జి.టి .ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు - చంద్రరావు**

ప్రజాస్వామ్యం / గజపతినగరం: ఎస్.జి .టి ల సమస్యలపై విద్యాశాఖ కమిషనర్ తమిమ్ అన్సారీయా ను మంగళగిరిలో గల విద్యాశాఖ కమిషనర్ ఆఫీసులో సోమవారం కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఎస్జిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.చంద్ర రావు విలేకరులకు తెలియజేశారు ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు కే.చందర్రావు విలేకరులతో మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఎస్జీటీలకు మాత్రమే అవకాశం కల్పించాలని వినతిపత్రంలో కోరినట్లు చెప్పారు.అదేవిధంగా ఎస్జీటీలకు నెలవారీ ప్రమోషన్లను జరిపించాలని, ఎమ్మెల్సీ ఓటు హక్కును కూడా కల్పించాలని వినతి పత్రంలో కమిషనర్ను కోరినట్లు కే.చందర్రావు తెలియజేశారు .సంవత్సరాల తరబడి ఎస్జీటీ ఉపాధ్యాయుడు ఏ విధంగా ఎస్జిటి గానే మిగిలిపోతున్నాడో కమిషనర్ అన్సారియా కు వివరించినట్లు కే చందర్రావు చెప్పారు కే.చందర్రావు తో పాటు కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో కొక్కెరగడ్డ సత్యం , కృష్ణ జిల్లా నుంచి కె.సురేష్, ఉన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

**జిల్లా కలెక్టర్ డా:ఎన్. ప్రభాకర రెడ్డి**



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మే 04: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ డా:ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు.సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రజల కోరిక మేరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి ఆర్ వైశాలి, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ దిలీప్ చక్రవర్తితో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆన్లైన్ ద్వారా అందుతున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాగే గతంతో పోలిస్తే పెండింగ్ ఫిర్యాదుల సంఖ్య గణనీ యంగా తగ్గడం శుభపరిణామమని, అయితే ఇంకా కొన్ని కీలక శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అధికారులు తమ మొబైల్ ఫోన్లు లేదా ట్యాబ్‌ల ద్వారా ఎప్పటికప్పుడు ౯+=౯ పోర్టల్‌ను పర్యవేక్షించాలని, సోమవారం వచ్చే ఫిర్యాదులను కూడా అదే రోజున పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను మెరుగుపరిచేందుకు ప్రతి సోమవారం 'స్పెషల్ డ్రైవ్' నిర్వహించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. పోలీస్ శాఖ వంటి కొన్ని విభాగాలు ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇతర శాఖలు కూడా అదే స్ఫూర్తితో పనిచేసి జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబం ధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేపట్టి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహిం చాలని అధికారులకు తెలిపారు. పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీల విషయంలో మరింత జాగ్రత్త వహించాలని,జిల్లా అధికా రులకు అందిన అర్జీలను పరిష్కరించేందుకు సమయం కేటా యించి సమీక్ష చేయాలన్నారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పిజిఆర్ఎస్ కు 72 వినతులు అందాయి పిజిఆర్ఎస్ 52- రెవిన్యూ క్లినిక్ 20ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### సీఎంఆర్ డెలివరీ, ఎఫ్‌సీఐ రైస్ సరఫరా,
## గోడౌన్ స్పేస్ మిల్లర్ల సమస్యలపై జాయింట్ కలెక్టర్ సమీక్ష

ప్రజాస్వామ్యం/ పార్వతీపురం మే 4:జిల్లాలో ధాన్యం సేకరణ, మిల్లింగ్, సీఎంఆర్ డెలివరీ, అలాగే ఎఫ్‌సీఐకు బియ్యం సరఫరా ప్రక్రియలను వేగవంతం చేయడంపై జాయింట్ కలెక్టర్ గారు సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు. 1. సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయడంసీఎంఆర్ డెలివరీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.మిల్లుల వద్ద నిల్వ ఉన్న బియ్యాన్ని వెంటనే ప్రాసెస్ చేసి ఎఫ్‌సీఐ ప్రమాణాలకు అనుగుణంగా డెలివరీ చేయాలని సూచించారు.డెలివరీలో ఆలస్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.2. గోడౌన్ స్పేస్ ఏర్పాటుమిల్లర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు తగిన గోడౌన్ స్పేస్ (ర్శీతీఘ్రస్త్రవ ంజూఖషవ) అందుబాటులో ఉంచాలని చెప్పారు.ధాన్యం నిల్వ మరియు బియ్యం నిల్వలో రద్దీ లేకుండా ముందస్తు ప్లానింగ్ చేయాలని సూచించారు.అవసరమైన చోట అదనపు నిల్వ కేంద్రాలు గుర్తించి వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. 3. ఎఫ్‌సీఐ రైస్ డెలివరీఎఫ్‌సీఐకి బియ్యం సరఫరా ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.లాజిస్టిక్స్ సమస్యలు తలెత్తకుండా రవాణా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ప్రతి మిల్లులో డెలివరీ స్టేటస్‌ను రోజువారీగా పర్యవేక్షించాలని చెప్పారు. 4.



మిల్లర్ల ఇన్సెంటివ్స్ బిల్లులుమిల్లర్లకు సంబంధించిన ఇన్సెంటివ్ బిల్లులు ఆలస్యం కాకుండా త్వరగా ప్రాసెస్ చేయాలని ఆదేశించారు.బిల్లుల క్లియరెన్స్ వేగవంతం చేయడం ద్వారా మిల్లర్లకు ఆర్థిక ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు.సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. 5. సమగ్ర సూచనలుమొత్తం ధాన్యం సేకరణ--మిల్లింగ్--డెలివరీ ప్రక్రియలో సమన్వయం, పారదర్శకత మరియు వేగం ఉండాలని జాయింట్ కలెక్టర్ గారు పేర్కొన్నారు.రైతులు, మిల్లర్లు మరియు ప్రభుత్వ సంస్థలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు.ఈ సమీక్షలో ముఖ్యంగా సీఎంఆర్ డెలివరీ వేగవంతం, గోడౌన్ సదుపాయం, ఎఫ్‌సీఐ సరఫరా సమర్థత మరియు మిల్లర్ల బిల్లుల క్లియరెన్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టారు.

## మునిసిపల్ కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

**మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర్ రెడ్డి**




ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మే 04: మునిసిపల్ కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోసోమవారం ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. కార్మికుల సేవలు సమాజానికి అమూల్యంఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే మునిసిపల్ కార్మికులు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. వారు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని సూచించారు.ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీశిబిరంలో కార్మికులకు సాధారణ మరియు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ వైద్యులు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పావని, జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయ అధికారి నాగభూషణ రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా వై. నాగశివ జ్యోతి, వైద్యులు, మునిసిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాలూరులో అత్యాధునిక "వాసవి భవన్" ప్రారంభించిన మంత్రి సంధ్యారాణి

ప్రజాస్వామ్యం/?సాలూరు, మే 04: సాలూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన "వాసవి భవన్" ఏసీ కళ్యాణమండపాన్ని సోమవారం అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి గారు మరియు రాజ్యసభ మాజీ సభ్యులు శ్రీ టీ.జీ. వెంకటేష్ గారు ముఖ్య అతిథులుగా హాజరై, భవనాన్ని ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి గారు మరియు టీ.జీ. వెంకటేష్ గారు సంయుక్తంగా రిబ్బన్ కత్తిరించి వాసవి భవనాన్ని ప్రజలకు అంకితం చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం ఎప్పుడూ ముందుంటుందని, ఈ అత్యాధునిక భవనం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి కొనియాడారు. టీ. జీ. వెంకటేష్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర



ను గుర్తు చేస్తూ, సాలూరులో ఇంతటి చక్కని వసతులతో కూడిన భవనాన్ని నిర్మించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ?సాలూరు పట్టణ ప్రజలకు శుభకార్యాల నిర్వహణకు ఈ ఏసీ కళ్యాణమండపం ఒక చక్కని వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

### ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో
## వైభవం గా శ్రీవారి తులాబారం



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం స్థానిక కీటిన్ పేట దరి ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి వారి ఆలయం లో అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు కడు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం 7:00 గం.లకు శ్రీవారి తులా బారం అతి వైభవముగా జరిగినది. ఈ తులాబారం కార్యక్రమం లో అశేష భక్తజనులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులతో పాటు తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల శ్రీరామచంద్ర మూర్తి, కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి, కలిగొట్ల భానోజిరావు, కలిగొట్ల శ్రీనివాసరావు, తాతాజీ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.

# ఘనంగా ప్రారంభమైన బ్లూమింగ్ మైండ్స్ ప్లే స్కూల్

## విద్యలనగరం విజయనగరంలో చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే లక్ష్యంతో , శిక్షణతో పాటు క్రమ-శిక్షణ , విలువలతో కూడిన విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన బ్లూమింగ్ మైండ్స్ ప్లే స్కూల్ కొత్త అగ్రహారం మూడో వీధిలో ఘనంగా ప్రారంభమైంది.

బ్లూమింగ్ మైండ్స్ ప్లే స్కూల్ వ్యవస్థాపకురాలు సముద్రాల గిరిజ ప్రసన్న, డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్, జి. కళ్యాణి ల ఆధ్వర్యంలో సృజనాత్మకతకు పెద్ద పీట వేస్తూ ఏసీ క్యాంపస్ సదుపాయంతో పాటు ఆడియో వీజవల్ విద్యాబోధనతో ఏర్పాటుచేసిన ప్లే స్కూల్‌ను మాజీ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి లాంఛనంగా ప్రారంభించారు.

అమ్మ ఒడి వంటి వాతావరణం, నాణ్యమైన విద్యా ప్రమాణాలతో చిట్టి పాదాల తొలి అడుగులకు ఆహ్వానం పలికే తరగతి గదులను ప్రముఖ వైద్యులు డాక్టర్ సన్యాసమ్మ, రాజాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వప్న హైందవి, మాజీ కార్పొరేటర్ పిన్నింటి కళావతి ప్రారంభించారు. పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తూ ఆటపాటల మధ్య విద్యాబోధన గావించేందుకు బ్లూమింగ్ మైండ్స్ ప్లే స్కూల్ చిరునామాగా నిలుస్తుందని అతిథులు అభివర్ణించారు. ఈ ప్రారంభోత్సవంలో విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత , లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు భవిరెడ్డి శివప్రసాద్ రెడ్డి, కుసుమంచి సుబ్బారావు, చాంబర్ ఆఫ్ కామర్స్ పూర్వ అధ్యక్షులు ఎం.వి చలం, రోటరీ క్లబ్ పూర్వ గవర్నర్ మడిపల్లి రామారావు, మాజీ కార్పొరేటర్లు కర్రోతు రాధామణి, కంటుభుక్త తవిటి రాజు, పెనుమజ్జి విజయలక్ష్మి , శ్రీ బాలాజీ టెక్స్టైల్ మార్కెట్ అధ్యక్షులు బూడి వెంకట్రావు, పూర్వ అధ్యక్షులు పులిపాటి రామారావు, ప్రముఖ వ్యాపారవేత్తలు శివ్వా నాని, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ పరిపాలన అధికారి డాక్టర్ ఎన్.వి. సూర్య నారాయణ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ గోటేటి హిమబిందు, గురజాడ అప్పారావు వారసులు వెంకటేశ్వర ప్రసాద్, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ భూపతి, ప్రముఖ న్యాయవాది నాలుగస్తుల రాజు, ప్రముఖ ఆధ్యాత్మిక గురువు ఉపద్రష్ట వరప్రసాద్, పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి చెందిన పెంటపాటి కారామరాజు, పెంటపాటి ముత్యాలు, విశ్రాంత ఆడిట్ అధికారి కంచర్ల రాజేశ్వరరావు ,అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ లోకేష్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నాయకులు ఉప్పల ఈశ్వరరావు, తవ్వ మోహన్ రావు, బోండా రమేష్, పలుకూరి ప్రభావతి, శ్రీ వాసవి కంటోన్మెంట్ ఆర్యవైశ్య సంఘం నాయకులు వి. సత్యనారాయణమూర్తి, ఇమ్మిడిశెట్టి సత్యనారాయణ, మల్లిబాబు, వాసవి ఫౌండేషన్ నాయకులు మండవల్లి వెంకటరాజు, గురజాడ పబ్లిక్ స్కూల్ అధినేతలు డాక్టర్ ఎం.వి.ఆర్. కృష్ణాజి, ఎం. స్వరూప, గీతాంజలి పబ్లిక్ స్కూల్ అధినేత శ్రీనివాస్, ఎయిమ్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ బాలాజీ, సన్ షైన్ స్కూల్ కరస్పాండెంట్ సంధ్య, జాగృతి పాఠశాల కరస్పాండెంట్ నటరాజ్, డైరెక్టర్ వంశీ, ప్రిన్సిపల్ సత్యరాణి, రోటరీ క్లబ్ సభ్యులు ఏల్చూరి చిన్న మస్తాన్ రావు, విశాఖపట్నంకు చెందిన ప్రముఖ సాహితీవేత్త రచయిత్రి పల్లంట్ల లక్ష్మీ భవాని, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముళ్ళపూడి సుభద్ర దేవి తదితరులు పాల్గొన్నారు.


















EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET-PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022